# పటాన్‌చెరు నియోజకవర్గంలో 5 మున్సిపాలిటీల విజయం కేసీఆర్‌కు బర్త్‌డే గిఫ్ట్

### ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 16(పిడికిలి) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల గెలుపును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జన్మదిన కానుకగా అందిస్తున్నామని రాష్ట్ర మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఆర్‌సీ పురంలో పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కట్టారని పేర్కొన్నారు. 420 హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్కటైనా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. అధికార దుర్వినియోగం, కౌన్సిలర్లను కౌంటింగ్ కేంద్రాల నుంచి కిడ్నాప్ చేయడం వంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి–అభివృద్ధి పోరులో అభివృద్ధే విజయం సాధించిందన్నారు.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం సంతోషకరమన్నారు. ఈ విజయానికి మార్గదర్శకత్వం చేసిన రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుకు కృతజ్ఞతలు



తెలిపారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో సమన్వయంతో పనిచేసి ఈ ఫలితాన్ని సాధించామని చెప్పారు. ఇస్నాపూర్ గెలుపు ప్రత్యేకమని, ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఇంద్రేశం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లుగా గోసుల శ్రీనివాస్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్; గుమ్మడిదల మున్సిపాలిటీకి పట్నం మాణిక్యం, గోవర్ధన్ రెడ్డి, తోంట అంజయ్య యాదవ్; గడ్డపోతారం మున్సిపాలిటీకి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, బాలు రెడ్డి, కాటా రాజు; ఇస్నాపూర్ మున్సిపాలిటీకి ఎర్రోళ్ల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సోమి రెడ్డి, కుమార్ గౌడ్, విష్ణు వర్ధన్, పృథ్వీరాజ్, సంపత్; జిన్నారం మున్సిపాలిటీకి పాల సాయిరాం,



వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్‌లు సమన్వయం చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో గోసుల శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాలు రెడ్డి, గుమ్మడిదల మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్తకు ఆదర్శ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అమీన్‌పూర్ సమస్యలపై కమిషనర్‌ను కలిసిన పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు




**అమీన్‌పూర్, ఫిబ్రవరి 16(పిడికిలి) :** అమీన్‌పూర్ ప్రాంత ప్రజల తరఫున అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధులు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి పలు కీలక సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రాంత అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.నివాస ప్రాంతాల మధ్య ఉన్న డంప్ యార్డ్ కారణంగా తీవ్రమైన కాలుష్యం, దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డంప్ యార్డ్‌ను పూర్తిగా తొలగించాలని విజ్ఞప్తి చేశారు.నేషనల్ హైవే నుంచి అమీన్‌పూర్‌కు అనుసంధానించే రహదారి పనులు భూసేకరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంతో ఆలస్యమవుతున్నాయని కమిషనర్ తెలిపారు. భూసేకరణ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. హైవే మార్గంలోని అడ్డంకులను మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు త్వరలోనే పరిష్కరిస్తాయని పేర్కొన్నారు.సరైన డ్రైనేజీ నిర్వహణ లేకపోవడంతో సరస్సుల్లో మురుగు నీరు కలుస్తున్న సమస్యపై అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశానికి హాజరై ఐక్యతను చాటిన సభ్యులకు, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. అమీన్‌పూర్ సమగ్ర అభివృద్ధి కోసం తమ కృషి నిరంతరం కొనసాగుతుందని అధ్యక్షుడు ఆకుల తిరుమల్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల తిరుమల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నరేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్‌చందర్ పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో 3వ ధమ్మయాత్రకు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 16(పిడికిలి) :** కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా నుంచి నాగార్జునసాగర్ బుద్ధవనం వరకు నిర్వహిస్తున్న 3వ ధమ్మయాత్రకు పటాన్‌చెరులో ఘన స్వాగతం లభించింది. ఫిబ్రవరి 2న ప్రారంభమైన ఈ యాత్ర సుమారు 450 కిలోమీటర్ల మేర కొనసాగుతోంది. థాయిలాండ్‌కు చెందిన భిక్షువులు, భారతీయ బౌద్ధ భిక్షువులు ఈ పవిత్ర యాత్రలో పాల్గొంటున్నారు. సోమవారం పటాన్‌చెరు చేరుకున్న ధమ్మయాత్రకు అంబేద్కర్ యువజన సమితి ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం నిర్వహించారు. భిక్షువులకు పూలమాలలతో ఆహ్వానం పలికి, "జైభీమ్" నినాదాలు, బౌద్ధ మంగళగీతాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ ప్రజలు, యువజన సంఘాల ప్రతినిధులు, బౌద్ధ భక్తులు భారీ సంఖ్యలో హాజరై యాత్రకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు శాంతి, అహింస, సమానత్వం, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న



అసహనం, వివక్ష, ద్వేష రాజకీయాలకు బౌద్ధ ధర్మం శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపుతుందని తెలిపారు. యువత బుద్ధుని సూత్రాలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో సానుకూల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ధమ్మయాత్ర విజయవంతంగా నాగార్జునసాగర్ బుద్ధవనం చేరి దేశవ్యాప్తంగా శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వ సందేశాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో



గగన్ మాలిక్, ఫ్రా సొంగసాక్ కోవిడో, రుద్రారం శంకర్, బల్వంత్, ఆదిత్య రెడ్డి, కోమరగూడెం వెంకటేష్, కృష్ణ, రాజు, విజయ్ తదితరులు, స్థానిక నాయకులు, బౌద్ధ భక్తులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎంపీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు

### అమీన్పూర్‌లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా

**అమీన్పూర్, ఫిబ్రవరి 16 (పిడికిలి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గ భవాని మాత సహిత శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వారితో పాటు నల్ల సత్యనారాయణ రెడ్డి దంపతులు, ఎర్రొల జగన్నాథం దంపతులు కూడా పాల్గొన్నారు. పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించబడింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో



మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కృష్ణ, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, ఆర్కల మాణిక్ రెడ్డి, నర్సింలు, నల్ల మాధవ్ రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, కొండకల్ల శ్రీనివాస్,



తుమ్మల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# గుమ్మడిదలలో నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

### అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 16(పిడికిలి) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని గుమ్మడిదలలో నేడు వేడుకలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఉదయం 10:00 గంటలకు గుమ్మడిదల చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం



నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరవుతారని తెలిపారు.అలాగే బీఆర్ఎస్ పార్టీ పెద్దలు, తాజా మరియు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు పార్టీ ముఖ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించబడిన చారిత్రక ఘట్టాన్ని స్మరించు కుంటూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కృష్ణారెడ్డి, సత్యనారాయణ

### సోమిరెడ్డి కృష్ణారెడ్డి అనే నేను, ఆకులసత్యనారాయణ అనే నేను,



**అందోల్ జోగిపేట్ ఫిబ్రవరి 16 (పిడికిలి ) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో మొన్న జరిగినటువంటి మున్సిపల్ ఎలక్షన్లో గెలిచినటువంటి కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార చేశారు.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు 20వ వార్డు నుంచి గెలిచినటువంటి సోమిరెడ్డి గారి కృష్ణారెడ్డిని (మున్సిపల్ చైర్మన్) గా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే 15వ వార్డు నుంచి గెలిచినటువంటి ఆకుల సత్యనారాయణ (వైస్ చైర్మన్) గా ప్రమాణ స్వీకారం చేశారు. మాకు ఇచ్చినటువంటి బాధ్యతలు కానీ పనులు కానీ మున్సిపల్ కు సంబంధించినటువంటి అలాగే అందోల్ – జోగిపేట పట్టణ అభివృద్ధికై వినయ విధేయతలతో తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

# హాజ్రాత్ సయ్యద్ షా ఖాజా షరీఫ్ 40 వ ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న దామోదర్ రాజనర్సింహ







**వట్పల్లి మండల్ ఫిబ్రవరి 16 (పిడికిలి) :** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం దర్గా ఎ హజ్రత్ సయ్యద్ షా ఖ్వాజా దాస్ ఖాజా షరీఫ్ 40 వ వార్షిక ఆరాధన మహోత్సవం (ఉర్సు ఉత్సవం) లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు.వట్పల్లి మండల కేంద్రంలో ఉన్న ఖ్వాజా షరీఫ్ దర్గా ను దర్శించుకున్నారు. షరీఫ్ దర్గా కు చద్దర్ ను సమర్పించారు. దర్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం, సామూహికశీగా భోజనశాలలో నేలపై కూర్చొని భక్తులతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సహపంక్తి భోజనం చేసి తన నిరాడంబరాన్ని చాటారు.

# నారాయణ పాఠశాల ఓ సి ఎల్ బి ఎన్ చింతలకుంట శాఖలో మహాశివరాత్రి సంబరాలు



**తెలంగాణ :** ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజా రాజేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి శ్వేత అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో అలరించగా, ఇటువంటి సంబరాలు విద్యార్థుల్లో సంప్రదాయాలపై ఆసక్తిని పెంపొందిస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు.శివ తాండవ నృత్యం తొ శివుడి రూపాన్ని కళ్ళకు కట్టినట్లుగా, ఆ శివ పార్వాతులే అక్కడికి వచ్చారా అనేలా ప్రదర్శించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు తల్లీ దండ్రులను, ఉపాధ్యాయులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించే దుకు సహకరించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం హేమాంబర్, ఆర్ ఐ రవి ప్రసాద్, ఆర్ అండ్ డి టీం మహేశ్వరీ, కో ఆర్డినేటర్ గాయత్రి, శరత్, ప్రిన్సిపాల్ రాజేశ్వరి దేవి, అకాడమిక్ డీన్ లావణ్య, వైస్ ప్రిన్సిపల్ శ్వేత, ఎ ఒ ఫణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# యూరో కిడ్స్ స్కూల్ వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి.







**తెలంగాణ :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని యూరో కిడ్స్ ప్రీ స్కూల్ వార్షికోత్సవం చిన్నారుల ప్రతిభకు అద్భుత వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. చిన్న వయసులోనే వేదికపై ధైర్యంగా మాట్లాడటం, సమన్వయంతో నృత్యాలు చేయడం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు. ప్రతి చిన్నారి ఒక ప్రత్యేక ప్రతిభ కలవాడేనని, వారికి సరైన దారి చూపితే భవిష్యత్తులో పెద్ద విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు.పాఠశాల నిర్వాహకులు చంద్రబాబు, సుష్మిత మాట్లాడుతూ "పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించడం మా లక్ష్యం" అని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయవంతమైన కార్యక్రమం సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సమక్షంలో 5,గురు స్వతంత్ర కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం



**తెలంగాణ :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన, 5, గురు కార్పొరేటర్లు,ఆదివారం నాడు, కాంగ్రెస్ పార్టీ, తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో నీ, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో,మంత్రి పొంగులేటి సమక్షంలో, ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, కేంద్రానికి సంబంధించిన మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీలో చేరారు,వారిని మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో 1 వ, డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ,13 వ, డివిజన్ కార్పొరేటర్, తలుగు శాంతా,34 వ, డివిజన్ కార్పొరేటర్, బట్టు విజయలక్ష్మి, 42 వ డివిజన్ కార్పొరేటర్, దున్నపోతుల మణి, 48 వ డివిజన్ కార్పొరేటర్, ధర్మసోత్ నరేష్, ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు,వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎం బీ సీ, బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






**తెలంగాణ :** భద్రాద్రి స్టేడియం, సీఈఆర్ క్లబ్, పీవీ కాలనీ నందు, శనివారం నాడు, మణుగూరు బాస్కెట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన, స్నేహపూర్వక ఎంబీసీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో,ముఖ్య అతిథులుగా, పినపాక నియోజకవర్గ,శాసనసభ్యులు, పాయం వెంకటేశ్వర్లు, హాజరయ్యారు. ఈ సంద ర్భంగా, క్రీడకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే, మాట్లాడుతూ పట్టుదలతో క్రీడలలో ముందుకు సాగితే విజయం సాధించవ చ్చని,గెలుపు ఓటములనేది, సహజమేనని,కానీ పట్టుదలతో గెలుపే లక్ష్యంగా, క్రీడాలలో,బాగా రాణించాలని మంచి పేరు, క్రీడా జట్టు, సంపాదించుకోవాలని, ఎమ్మెల్యే పాయం, ఆకాంక్షించారు, ముఖ్యంగా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ,జట్టు భావన, మరియు నైపుణ్యత లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొ న్నారు. అనంతరం క్రీడాకారులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించిన,ఎమ్మెల్యే పాయం,గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు, నియోజకవర్గ ఎమ్మెల్యే,గా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం, బాస్కెట్‌బాల్ కార్యనిర్వాహకులు ,ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు,కి, జెర్సీని, బహుకరించి అతను కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత,ఉప సర్పంచ్, కోటుం మనోజ్ కుమార్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ,కూనవరం పంచాయతీ 10వ వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, క్రీడాకారులు, నిర్వాహకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్చెరు నియోజకవర్గంలో నాలుగు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

### ఇంద్రేశం మున్సిపాలిటీ వాయిదా

**పటాన్చెరు, ఫిబ్రవరి 16(పిడికిలి) :** పటాన్చెరు నియోజకవర్గంలోని నాలుగు మున్సిపాలిటీలలో నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఎన్నుకున్నారు.

ఇంద్రేశం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

1) జిన్నారం మున్సిపాలిటీ:

జిన్నారం మున్సిపల్ చైర్మన్‌గా జనార్ధన్, వైస్ చైర్మన్‌గా ప్రతాపరెడ్డి (బీజేపీ) ప్రమాణ స్వీకారం చేశారు.

2) గడ్డపోతారం మున్సిపాలిటీ:

గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్‌గా గద్దె సుష్మ, వైస్ చైర్మన్‌గా మహేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు.

3) గుమ్మడిదల మున్సిపాలిటీ:

గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్‌గా పావని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా సంధ్య గోవర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

4) ఇస్నాపూర్ మున్సిపాలిటీ:

ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా సుమలత, వైస్ చైర్మన్‌గా పటోళ్ల మాధవి నరేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై అభినందనలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని నూతన ప్రతినిధులు పేర్కొన్నారు.

